


# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 16-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## తెలంగాణ ధనిక రాష్ట్రం
# అది రోశయ్య చలవే

- తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి
- రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి
- తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం
- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్యవైశ్యులు సౌమ్యులని,

2లో

### సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?



- ★ సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- ★ దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్
- ★ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్)- మిగతా 2 లో

### హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

- ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
- అమెరికాతో చర్చలు జరగడం లేదంటూ ఇరాన్ ఖండన
- ఒమన్‌తో మాత్రమే సంప్రదింపులు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
- ట్రూత్ సోషల్‌లో ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు
- హార్ముజ్ జలసంధి భవిష్యత్తుపై కొనసాగుతున్న అనిశ్చితి



హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం- మిగతా 2 లో

### రెండేళ్ల తర్వాత తొలిసారి మీడియా ముందుకు షేక్ హసీనా!

- నేడు తొలిసారి మీడియా ముందుకు రానున్న షేక్ హసీనా
- భారత్‌లో ఆశ్రయం పొంది నేటికి సరిగ్గా రెండేళ్లు
- ఢిల్లీ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రసంగం
- ఈ సమావేశంతో తమకు సంబంధం లేదన్న భారత ప్రభుత్వం
- బంగ్లాదేశ్ ఆరా తీయడంతో స్పష్టతనిచ్చిన విదేశాంగ శాఖ



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సుదీర్ఘ విరామం తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు రానున్నారు. స్వదేశంలో అధికారం కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమె, బుధవారం ఢిల్లీ నుంచి వర్చువల్- మిగతా 2 లో

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

- ప్రధాని వీడియో తొలగింపుపై జుకర్‌బర్గ్‌కు 3 రోజుల గడువు
- క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సూచన
- లేకపోతే సేఫ్ హార్బర్ రక్షణపై చర్యలుంటాయని హెచ్చరిక
- సాంకేతిక లోపమే కారణమని మెటా వివరణ
- మెటా వివరణపై ఐటీ శాఖ అసంతృప్తి.
- చిన్నారుల అసభ్యకర కంటెంట్‌పై సోషల్ మీడియా సంస్థలకు మరో హెచ్చరిక



భారత ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను ఫేస్‌బుక్‌లో కొద్దిసేపు తొలగించిన ఘటనపై మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌కు కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల గడువు విధించినట్టు సమాచారం.

2లో

### పాక్ వేడుకున్నా వెంటనే ఒప్పుకోలేదు



- ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థానే కాల్పుల విరమణ కోరినట్లు సీడీఎస్ వెల్లడి
- వారి విన్నపాన్ని వెంటనే అంగీకరించలేదన్న జనరల్ అనిల్ చౌహాన్
- భారత్ ప్రణాళికలో ఉన్న దాడులన్నీ పూర్తైన తర్వాతే స్పందించినట్లు వెల్లడి
- పాక్ సైనిక స్థావరాలు భారత పరిధిలో ఉన్నాయని తెలియజేయడమే లక్ష్యమని వివరణ

ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ కోరినా, వెంటనే అంగీకరించలేదని- మిగతా 2 లో

### ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. తొలి పూజ



- ఖైరతాబాద్‌లో కొలువుదీరిన 69 అడుగుల మహాగణపతి
- పంచముఖ సంకటహర రూపంలో దర్శనమిస్తున్న గణనాథుడు
- మట్టితో పర్యావరణ హితంగా విగ్రహం నిర్మాణం
- సోమవారం గవర్నర్ చేతుల మీదుగా తొలి పూజ
- ఆదివారం నుంచే దర్శనానికి పోటెత్తిన భక్తజనం

భాగ్యనగరంలో వినాయక చవితి ఉత్సవాల- మిగతా 2 లో

### వైఫల్యాలకు భయపడొద్దు కఠిన మార్గాన్నే ఎంచుకోండి

అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్



- గౌరవ అతిథిగా మంత్రి నారా లోకేశ్... విద్యార్థులకు దిశానిర్దేశం
- భవిష్యత్ అవకాశాల కోసం ఏపీ విద్యారంగంలో సమూల మార్పులు
- యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని మంత్రి లోకేశ్ ఆకాంక్ష
- వైఫల్యాలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
- యువత కలల సాకారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు- మిగతా 2 లో

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు
- మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి
- ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి



2లో

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ (ఎజు=) అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా

### రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు



- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ
- ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి- మిగతా 2 లో

# రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

మొదటిపేజీ తరువాయి – సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.c

# సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

మొదటిపేజీ తరువాయి – ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు

మొదటిపేజీ తరువాయి – లభించింది. వారం క్రితం 34 శాతంగా ఉన్న వర్షపాత లోటు ప్రస్తుతం 18 శాతానికి తగ్గింది. ప్రస్తుత రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణంగా 297.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 245 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షపాతం ఒకే రీతిలో లేదు. తిరుమలగిరిలో 45 శాతం, సైదాబాద్‌లో 35 శాతం, మారేడ్‌పల్లిలో 31 శాతం, అంబర్‌పేటలో 27 శాతం, నాంపల్లి, చార్మినార్‌లలో 26 శాతం చొప్పున అత్యధిక లోటు నమోదైంది. మరోవైపు, గోల్కొండలో సాధారణం కంటే 19 శాతం, బహదూర్‌పురాలో 5 శాతం అధిక వర్షపాతం నమోదైంది. షేక్‌పేట, అమీర్‌పేట, ముషీరాబాద్, ఆసిఫ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వర్షపాతం సాధారణ స్థాయికి చేరువలో ఉంది. ఇదిలా ఉండగా, రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆగస్టు 10 వరకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి – ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

# వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి

మొదటిపేజీ తరువాయి – (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందుకోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

## వైఫల్యాలను చూసి భయపడొద్దు

పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

## విలువలతో కూడిన విద్య అమృత ప్రత్యేకత

అమృత యూనివర్సిటీ అందిస్తున్న విద్యను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "చాలా విశ్వవిద్యాలయాలు జ్ఞానాన్ని, పట్టాలను అందిస్తాయి. కానీ అమృత యూనివర్సిటీ ఆలోచించడం, నాయకత్వం వహించడం, సేవ చేయడం వంటివి నేర్పుతుంది. విద్య అంటే కేవలం కెరీర్ నిర్మించుకోవడం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినదని ఈ వర్సిటీ విశ్వసిస్తుంది. కరుణ, విలువలతో సమాజానికి సేవ చేయడమే విద్య అంతిమ లక్ష్యమన్న పూజ్యనీయులైన 'అమ్మ' దృక్పథం ఎంతో గొప్పది" అని కొనియాడారు. జ్ఞానం మనకు నైపుణ్యాన్ని, సాంకేతికత శక్తిని ఇస్తే, కరుణ వాటికి ఒక పరమార్థాన్ని ఇస్తుందని, అదే అమృత నేర్పే అత్యున్నత పాఠమని అన్నారు.

## నైపుణ్యంపై దృష్టి సారించండి

జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సులువైన మార్గాన్ని కాకుండా, సవాళ్లతో కూడిన కఠినమైన మార్గాన్నే ఎంచుకోవాలని లోకేశ్ యువతకు సూచించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "మీరు ఎక్కడ మొదలుపెట్టారన్నది ముఖ్యం కాదు, ఎక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నదే ముఖ్యం. విజయం కోసం పరుగులు తీయకుండా, అత్యుత్తమ నైపుణ్యం సాధించడంపై దృష్టి పెట్టండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది" అని హితవు పలికారు. నిరంతరం నేర్చుకుంటూ, కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలాన్ని కలిగి ఉండాలని కోరారు.

## యువత కలలకు అండగా ఉంటాం

"భారతదేశం గర్వపడేలా ఏదైనా నిర్మించాలని కలలు కనండి. అది కంపెనీ కావచ్చు, కొత్త టెక్నాలజీ కావచ్చు, లేదా సామాజిక కార్యక్రమం కావచ్చు. మీ కలల సాకారానికి, మీ ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మీ జ్ఞానాన్ని ఉపయోగించండి" అని లోకేశ్ ఆకాంక్షించారు. 20 ఏళ్ల తర్వాత విద్యార్థులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా తిరిగి వచ్చి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమృత విశ్వ విద్యాపీఠం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విజయేంద్ర జీ, అడ్మినిస్ట్రేటివ్ డైరక్టర్ స్వామి నిజామృతానందపురి జీ, అమరావతి క్యాంపస్ రిజిస్ట్రార్ విపిన్ నాయర్, డీన్ సికె జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి – రాహుల్ గాంధీ అండగా నిలిచారు. వారు "రాజ్యాంగ సంరక్షకులు" అని అభివర్ణించిన రాహుల్, తమ హక్కుల కోసం పోరాడుతున్న వారు ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులు, ముంబైలో పోలీస్ వ్యాన్‌ను అడ్డుకుని వైరల్ అయిన యువతితో కలిసి బుధవారం ఆయన తన నివాసం (10 జన్?పథ్) వెలుపల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. "ఈ యువత, వీరిలాంటి వేలాది మంది భారతీయ యువకులు చేసిన దానికి నేను గర్వపడుతున్నాను. వారు రాజ్యాంగాన్ని, భారత దేశ స్ఫూర్తిని, దేశ భవిష్యత్తును కాపాడారు. లోపభూయిష్టంగా, కుప్పకూలిపోతున్న పనికిమాలిన వ్యవస్థకు వ్యతిరేకంగా గళం విప్పడం నేరం కాదు. వారు తమ ప్రజాస్వామ్య హక్కును మాత్రమే వినియోగించుకున్నారు" అని అన్నారు.

## క్షమాపణ వివాదంపై ఆగ్రహం

జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో 15 ఏళ్ల బాలిక ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆ తర్వాత కేసు నమోదు కావడంతో ఆమె సోషల్ మీడియాలో క్షమాపణ చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ సహా పలు పార్టీలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. బాలికను భయపెట్టి, బలవంతంగా క్షమాపణ చెప్పించారని ఆరోపించాయి. ఈ నేపథ్యంలో రాహుల్ స్పందిస్తూ.. విద్యార్థులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టారు. "విద్యార్థులు శాంతియుతంగా, ఎటువంటి దూకుడు లేకుండా నిరసన తెలిపారు. అయినా వారిని కొట్టారు, వేధించారు, బెదిరించారు. ఇప్పుడు వారి ఇళ్ల వద్దకు గూండాలను పంపి, క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇది పూర్తిగా అర్థరహితమైన చర్య. మేము దీనిని అంగీకరించం" అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి, విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెరుగైన విద్యా వ్యవస్థ, పరీక్షా పత్రాల లీకేజీలకు ముగింపు, యువతకు సురక్షితమైన భవిష్యత్తు కావాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మా గళం వినిపిస్తూనే ఉంటాం: విద్యార్థులు

ఈ సమావేశంలో ముంబైలో పోలీస్ వ్యాన్‌ను అడ్డుకున్న విద్యార్థి కార్యకర్త రియా అహిర్ మాట్లాడుతూ.. "నేను ముంబైలో పోలీస్ వ్యాన్‌ను ఆపిన అమ్మాయినే. నా గురించి ఇప్పుడు రకరకాల కథనాలు ప్రచారం చేస్తున్నారు. నేను పోలీసుల విధులకు ఆటంకం కలిగించలేదు. 20 మంది విద్యార్థులను అక్రమంగా నిర్బంధించకుండా అడ్డుకున్నాను. దీనికోసం ఇప్పుడు నన్ను వేధిస్తున్నారు. జూలై 27న పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఆగస్టు 5 వచ్చినా ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అయితే, నేను ఎవరికోసమైతే నిలబడ్డానో, ఆ యువత ఇప్పుడు నాకు అండగా నిలబడటం సంతోషంగా ఉంది" అని తెలిపారు. మరో నిరసనకారిణి ఫరా నాజ్ మాట్లాడుతూ.. "జూలై 20న మేము జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. మమ్మల్ని అదుపులోకి తీసుకుని దేశద్రోహులుగా ముద్ర వేశారు. ఎవరు ఏమనుకున్నా, మా దేశం కోసం, మా హక్కుల కోసం మా గళం వినిపిస్తూనే ఉంటాం" అని ధీమా వ్యక్తం చేశారు.

# పాక్ వేడుకున్నా వెంటనే ఒప్పుకోలేదు

మొదటిపేజీ తరువాయి – భారత మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. భారత్ నిర్దేశించుకున్న సైనిక లక్ష్యాలు పూర్తయ్యే వరకు వేచి ఉండాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఓ మీడియా కార్యక్రమంలో మాట్లాడిన చౌహాన్.. 2025 మే 10న ఉదయం డీజీఎంఓ హాట్‌లైన్ ద్వారా పాకిస్థాన్ కాల్పుల విరమణ కోరినట్లు వెల్లడించారు. అయితే అప్పటికీ భారత ప్రణాళికలో ఉన్న దాడుల్లో సగం కూడా పూర్తి కాలేదని తెలిపారు. అందుకే వెంటనే స్పందించకుండా మధ్యాహ్నం వరకు ఆపరేషన్ కొనసాగించామని వివరించారు. మే 9 రాత్రి నుంచి మే 10 మధ్యాహ్నం వరకు పాకిస్థాన్‌లోని 11 సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని తెలిపారు. హ్యాంగర్లు, రాడార్ కేంద్రాలు, యుద్ధ విమానాలకు గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. పాకిస్థాన్‌లోని ఏ సైనిక స్థావరమైనా భారత బలగాల పరిధిలోనే ఉందనే సందేశం ఇవ్వడమే లక్ష్యమని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్, రహీమ్ యార్ ఖాన్, భోలారి వంటి కీలక స్థావరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఆ స్థావరాల్లో ఇప్పటికీ మరమ్మతులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ తమ దాడులు విజయవంతమయ్యాయని భావించి తొలుత ధీమా ప్రదర్శించినా, భారత ప్రతిదాడుల తీవ్రత చూసి వెనక్కి తగ్గిందని అనిల్ చౌహాన్ అన్నారు. యుద్ధం కొనసాగితే మరింత నష్టం తప్పదని పాక్ గ్రహించిందని వివరించారు. ఉదయం 9.30 గంటలకే కాల్పుల విరమణ కోరినా, వెంటనే అంగీకరించలేదని చెప్పారు. మరింత స్పష్టమైన విజయం సాధించాలనే ఉద్దేశంతో మరో రెండు దఫాల దాడులు జరిపిన తర్వాతే కాల్పుల విరమణకు అంగీకరించినట్టు వెల్లడించారు. 2025 మే 7న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. తొలి దశలో పాకిస్థాన్‌లోని జైష్-ఎ-మహ్మద్, లష్కరే తోయిబాకు చెందిన తొమ్మిది ఉగ్ర శిబిరాలపై దాడులు చేసింది. అనంతరం పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో ప్రతిదాడికి ప్రయత్నించగా, వాటిని భారత బలగాలు అడ్డుకున్నాయి. ఆ తర్వాత పాకిస్థాన్ సైనిక స్థావరాలపై భారత్ దాడులు మరింత ఉధృతం చేసింది. యుద్ధభూమిలో పరిస్థితులను వేగంగా అంచనా వేసే సామర్థ్యం భారత బలగాలకు ప్రధాన బలమని అనిల్ చౌహాన్ అన్నారు. తమ దాడుల ప్రభావంతో పాటు పాకిస్థాన్ దాడుల ఫలితాలను కూడా త్వరగా విశ్లేషించగలిగామని, అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి – ఈ వ్యవహారంపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ సూచించింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నేతృత్వంలోని ఈ కమిటీ, ప్రధాని వీడియో తొలగింపును ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని వీడియోను తొలగించడం తీవ్రమైన విషయంగా పేర్కొంది. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఫేస్‌బుక్‌కు ప్రస్తుతం ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించినట్టు సమాచారం. అలా జరిగితే సోషల్ మీడియా సంస్థ అధికారులపై నేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. జులై 23న ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సెల్ఫీ వీడియోను పోస్టు చేశారు. తర్వాత అదే వీడియోను ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకుంటామని దాంట్లో హామీ ఇచ్చారు. అయితే ఫేస్‌బుక్‌లో ఆ వీడియో కొద్దిసేపు కనిపించకుండా పోవడంతో వివాదం చెలరేగింది. విమర్శలు రావడంతో మెటా వెంటనే ఆ పోస్టును పునరుద్ధరించింది. ఇటీవల పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరైన మెటా ప్రతినిధులు, ఇది సాంకేతిక లోపం వల్ల జరిగిందని క్షమాపణ చెప్పారు. అయితే ఐటీ శాఖ ఆ వివరణను పూర్తిగా అంగీకరించలేదు. నిజంగా సాంకేతిక లోపమే అయితే అలాంటి సమస్యలు మళ్లీ రాకుండా మెటా తన వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన అసభ్యకర కంటెంట్ ప్రకటనల రూపంలో కనిపిస్తున్న వ్యవహారంపైనా మెటాపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటీసు ఇచ్చింది. ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. గూగుల్, యూట్యూబ్, ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ సహా అన్ని సోషల్ మీడియా వేదికలు చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను కట్టడి చేసే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ స్పష్టం చేసింది. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు



మొదటిపేజీ తరువాయి – చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హార్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు. సమావేశం కావాలని కోరుతూ, మరోవైపు చర్చలు లేవని చెప్పడం ఇరాన్ నాయకత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అయితే ఒమన్‌తో మాత్రం సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత కోసం తాత్కాలిక ఏర్పాట్లపై చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ చర్చల్లో మరే ఇతర దేశం భాగస్వామి కాదని స్పష్టం చేసింది.

# తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే

మొదటిపేజీ తరువాయి – ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. రేపే తొలి పూజ

మొదటిపేజీ తరువాయి – సందడి అప్పుడే మొదలైంది. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహాన్ని నిర్వాహకులు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ ఏడాది 72వ ఉత్సవాల్లో భాగంగా 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి' రూపంలో గణనాథుడు కొలువుదీరాడు. విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంటనే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవడం ప్రారంభించారు. ఈసారి స్వామివారు ఐదు ముఖాలు, ఐదు పడగల సర్పం, బహుళ హస్తాలతో సంకటాలను హరించే రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గణపతికి ఒకవైపు 15 అడుగుల సోమనాథ జ్యోతిర్లింగం, మరోవైపు కాళికామాత విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితంగా రూపుదిద్దుకున్న ఈ విగ్రహ నిర్మాణంలో సుమారు 30 టన్నుల నదీ మట్టి (రాజస్థాన్ బనాస్ నది నుంచి), 20 టన్నుల ఇసుక, 25 టన్నులకు పైగా స్టీల్‌తో పాటు గడ్డి, సేంద్రియ రంగులను ఉపయోగించారు. ప్రఖ్యాత శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ పర్యవేక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు మూడు నెలల పాటు శ్రమించి ఈ భారీ విగ్రహాన్ని రూపొందించారు. గత జూన్‌లో కర్రపూజతో పనులు ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినమైన సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా మహాగణపతికి తొలి పూజ నిర్వహించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలో స్వామివారిని దర్శించుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 25 వరకు పూజలు కొనసాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, హైదరాబాద్‌లోని మరో ప్రసిద్ధ గణపతి మండపమైన బాలాపూర్‌లో ఈ ఏడాది పూరీ జగన్నాథ్ ఆలయ థీమ్‌తో మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## భగత్ సింగ్ నగర్ లోగణనాథుని కి రూ.25 వేల విలువైన సౌండ్ బాక్సులు, ఆంప్లిఫైయర్ అందజేత

సర్పంచ్ గారవేణి విజయ నాగరాజ్ యాదవ్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 15 మంగళవారం ఓదెల మండలం హరిపురం గ్రామంలోని భగత్ సింగ్ నగర్‌లో కొలువుదీరిన గణనాథుని కి రూ.25,000 విలువైన రెండు సౌండ్ బాక్సులు, ఆంప్లిఫైయర్‌ను అందజేసిన గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ అలాగే రూ.15,000, 5వ వార్డు సభ్యురాలు మాకోటి అనిత ఓదెలు యాదవ్ రూ.10,000 కలిసి గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్‌ను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు బేరం రాజయ్య, తొట్ల హరీష్, కమిటీ సభ్యులు తుమ్మల చంద్రయ్య, తుమ్మల కుమార్, అభిరామ్, మొండయ్య, సుగుణ, లక్ష్మి, స్వప్న, కనుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాఫ్ బుకింగ్ తో పంటల నమోదు

మండల వ్యవసాయ అధికారి భాస్కర్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : డిజిటల్ క్రాఫ్ బుకింగ్ ద్వారా వానాకాలం పంటల నమోదు జరుగుతుంది అని మండల వ్యవసావ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. పంట నమోదు వాలంటీర్ క్షేత్ర స్థాయి లో పంట సర్వే చేసి డిజిటల్ క్రాప్ బుకింగ్ చేస్తారు. వాలంటీర్లు పంట నమోదు చేసిన వెంటనే భూమి పాస్ బుక్ కు లింక్ ఉన్న నెంబర్ కు మెసేజ్ రావడం జరుగుతుంది. ఆ మెసేజ్ లో మీ సర్వే నెంబరు , అందులో ఏ పంట వేశారు అనే సమాచారం ఉంటుంది ఒకవేళ ఆ మెసేజ్లో మీరు వేసిన పంట గనక తప్పుగా నమోదు కాబడి ఉంటే వెంటనే మీ ఏ ఈ ఓ కి ఫోన్ చేసి తెలుపగలరు . లేదంటే మీ పంట ఉత్పత్తులు అమ్ముకునే సమయంలో ఐకెపి (వరి) లో గాని, సిసిఐ (పత్తి) లో గాని మీకు ఇబ్బంది కావడం జరుగుతుంది కేవలం మీ పంట తప్పుగా నమోదు అయిన వారు మాత్రమే ఫోన్ చేయగలరు.

## గ్రామ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్



**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం ప్రతినిధి) అశ్వాపురం సెప్టెంబర్ 15:-** ఈరోజు తుర్రంవారిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజ జాన్ మరియు ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ కలిసి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చెయ్యటం జరిగింది. ఈసందర్భంగా తుర్రంవారిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా గ్రామంలో జజ రోడ్ల నిర్మాణం చేపట్టాలని,అలాగే రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పొలం దారుల సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలు,రైతుల సమస్యలను వివరించి, త్వరితగతిన సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది. గ్రామ అభివృద్ధే లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.

## నేత్రదాత గెల్లు లక్ష్మి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : ఓదెల మండల కేంద్రానికి చెందిన గెల్లు లక్ష్మిమరణించగా వంగ రాయమల్లు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో,వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలు సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరూ అంధులకు చూపును ప్రసాదించిన కొడుకులు కోడండ్లు అవగాహన కల్పించిన వంగ రాయమల్లుకు సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ,ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం, అల్లం సతీష్,మేరుగు సారంగం, ,డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, సంతోష్ ,నవీన్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## వేంపల్లి లిఫ్ట్ ద్వారా 250 క్యూసెక్కుల నీటి విడుదల

ప్రత్యేక ఆనందం వ్యక్తపరిచిన ఆయా గ్రామాల రైతులు





**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : ముప్కాల్ మండలం వేంపల్లి ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ లిఫ్ట్ ద్వారా మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్ మోటార్ ఆన్ చేసి పంప్ హౌస్ ద్వారా నీటిని సరఫరా చేశారు.లక్ష్మీ కాలువ నుండి ఉదయం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు లక్ష్మీ కాలువ ద్వారా నీటి విడుదలతో వేంపల్లి లిఫ్ట్ ద్వారా కాలువలకు నీటిని సరఫరా చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ మహేష్ యాదవ్, ప్రాజెక్టు అధికారులు డీఈఈ డి.లోక్య, ఏఈ వినోద్, రైతు నాయకులు బుల్లెట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతిర్యాల కాలనీలో వైద్య శిబిరం డ్రైడేపై అవగాహన!

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: వైద్యారోగ్య సిబ్బంది

ఇంటింటా జ్వర సర్వే.. మందుల ఉచిత పంపిణీ

పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నియంత్రణ సాధ్యం.

**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం, సెప్టెంబర్ 15 :-** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతిర్యాల కాలనీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం చింతిర్యాల కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం, 'డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ రాజేశ్వరి,ఆశా కార్యకర్త ప్రశాంతి కాలనీలో పర్యటించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కాలనీలోని ఇళ్లను సందర్శించి ఎవరికైనా జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు వంటి లక్షణాలు ఉన్నాయా అని ఆరా తీశారు.జ్వర బాధితులను గుర్తించి వారికి అక్కడికక్కడే అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందజేశారు. ప్రతి శుక్ర, మంగళవారాల్లో ఇళ్లలోని నీటి తొట్టెలు,డ్రమ్ములు, కూలర్లను శుభ్రం చేసుకుని ఆరబెట్టుకోవాలని స్థానికులకు వివరించారు.నిల్వ




ఉన్న నీటిలోనే డెంగీ,మలేరియా వ్యాప్తి చేసే దోమలు గుడ్లు పెడతాయని స్పష్టం చేశారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు.ఏమాత్రం జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ప్రపంచ రికార్డుతో

పాల్వంచ పట్టణానికి ఖ్యాతి.

అంతర్జాతీయ వేదికపై మన

విద్యార్థుల ప్రతిభ గర్వకారణం.

విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన

తల్లిదండ్రులు,

ఉపాధ్యాయులు అభినందనీయులు.

అబ్దుల్ నుమాన్, రావుల

దీక్షితశ్రీ పాల్వంచ ఆణిముత్యాలు.

అభినందన సభలో కొత్తగూడెం కార్పొరేషన్

మేయర్ మూడ్ గణేష్.

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 15(పోరు తెలంగాణ (ప్రతినిధి,జివిరత్నం) :** చిన్ననాటి నుంచే విద్యార్థులు చదువుతో పాటు ఏదో ఒక క్రీడను ఎంచుకొని సాధన చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. అంతర్జాతీయ వేదికపై అద్భుత ప్రతిభ కనబరిచి, ప్రపంచ రికార్డుతో పాల్వంచ పట్టణ ఖ్యాతిని చాటిన స్థానిక విద్యార్థులు అబ్దుల్ నుమాన్, దీక్షితశ్రీలను ఆయన పట్టణ ఆణిముత్యాలుగా కొనియాడారు. పట్టణంలోనీ లిటిల్ ఫ్లవర్ స్కూల్, వెంగళరావు కాలనీలో ఏర్పాటు చేసిన విద్యార్థుల



అభినందన సభకు మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ రికార్డు సృష్టించిన అబ్దుల్ నుమాన్, రావుల దీక్షితశ్రీలను ఆయన శాలువాతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ, గ్లోబల్ వేదికపై మన ప్రాంత విద్యార్థులు ప్రతిభ చాటడం అందరికీ గర్వకారణమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు శారీరక, మానసిక ఉల్లాసానికి, కెరీర్ ఎదుగుదలకు క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని ప్రత్యేక ప్రతిభను సకాలంలో గుర్తించి, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం తోడైతే విద్యార్థులు ఏ రంగంలోనైనా అద్భుతాలు సృష్టిస్తారని ఈ విద్యార్థులు నిరూపించారని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు నామ కీర్తి, పగిడిపల్లి జయలక్ష్మి, హోలీ శ్రీను, నాయకులు



కాసర్ల రామారావు, గౌతమి కృష్ణ పల్లపు యాకయ్య, కుర్రు రమేష్, గొర్లె నరేష్, నామ పండు, నూనావత్ దినేష్, ఆలపాటి ప్రసాద్, తులసీరాం, కిరణ్, వాంగుడోత్ రవి, బిక్కులాల్, అల్లి వెంకటేశ్వర్లు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ అదినేత మగలూరు కృష్ణ, నుమాన్ తల్లితండ్రులు అబ్దుల్ రెహమాన్, ఆయేషా ఫిర్దోస్, దీక్షితశ్రీ తల్లితండ్రులు రావుల శ్రీనివాస్, సుమలత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయాలకు పట్టాభిషేకం

కేఎల్ఆర్ కళాశాలలో ఘనంగా

గ్రాడ్యుయేషన్ డే-2026



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 15(పోరు తెలంగాణ (ప్రతినిధి,జివిరత్నం) :** ఇంజనీర్స్ డేను పురస్కరించుకుని పాల్వంచలోని కేఎల్ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేషన్ డే--2026 వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న 2026 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల విజయాలను



అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు, ఐపీఎస్ గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కళాశాలలో పొందిన విద్యా, సాంకేతిక నైపుణ్యాలను సమాజ అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యా ప్రయాణంలో సాధించిన విజయాలను అభినందించడంతో పాటు, వారి భవిష్యత్ జీవిత ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేయడం గ్రాడ్యుయేషన్ డే ప్రధాన ఉద్దేశ్యమని కళాశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల విజయాలను సెలబ్రేట్ చేస్తూ, వారి కొత్త జీవిత ప్రస్థానానికి నాంది పలికేలా గ్రాడ్యుయేషన్ డే--2026ను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొంది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్‌పర్సన్ కె.నాగమణి, సెక్రటరీ కె.సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్ డా.టి.అనిల్ కుమార్, మురళి ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్లను అభినందిస్తూ వారి భవిష్యత్ ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విలీన దినోత్సవం గా ప్రకటించాలి

తెలంగాణ రైతాంగ సాయుధ

పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత సీపీఐదే

చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరావు

**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము)అశ్వాపురం, సెప్టెంబర్ 15:-**సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు మంగళవారం అశ్వపురం ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ మేలపుర సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా కమటం వెంకటేశ్వరావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. తెలంగాణలో భూస్వామ్య, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐకి ఉందన్నారు. వేలాది మంది రైతులు, కార్మికులు, ప్రజలు పోరాటంలో పాల్గొని త్యాగాలు చేశారని పేర్కొన్నారు. చారిత్రక వాస్తవాలను పక్కనపెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని కమటం వెంకటేశ్వరావు విమర్శించారు. నిజమైన చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 1947 ఆగస్టు 15 దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ నిజాం నవాబు నిరంకుశ పాలనకు దేశముక్కులు భూస్వాములు ఈ ప్రాంత ప్రజలను పీడిస్తూ వెట్టి చాకిరి బానిసత్వం కొనసాగిస్తూ మహిళలను అత్యాచారాలు చేస్తూ




దమన కాండా నిర్వహించారు. దీనికి వ్యతిరేకంగా ఆనాడు దొడ్డి కొమరయ్య, మోహిం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, నాయకత్వాన ఆనాడు చాకలి ఐలమ్మ ,మల్లు స్వరాజ్యం ,చంద్ర రాజేశ్వరరావు ఇలా అనేకమంది నాయకత్వంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాహితులై నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసి సుమారు 5000 మంది ప్రాణత్యాగం చేశారని సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు చనిపోయారని , 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన జరిగిందని , కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుమారు 24 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని, దేశంలోనే పెద్ద పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమేనని దీనిని పాఠ్యాంశాలలో చేర్చాలని భవిష్యత్ తరాలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సమానత్వం కోసం జరిగిందన్నారు. కానీ కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మత రాజకీయం సృష్టిస్తున్నారని ఇది సరైన విధానం కాదని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గుర్తించి సెప్టెంబర్ 17న విమోచన దినంగా ప్రకటించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లిఖార్జున్ ఏఐటీయూసీ మండల అద్యక్షుడు రాయపూడి రాజేష్ సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఏడేళ్ళి కమలాకర్ జక్కుల రామచందర్ కొత్తపల్లి సత్యనారాయణ ఖఅంట నాయకులు అక్కినపల్లి నాగేంద్ర ఖఅఎట నాయకులు రెడ్డిబోయిన వెంకన్న బండ్ల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలపాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15 :** ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట వరమని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ నాంపెల్లి విజయ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి చేతుల మీదుగా ఆయా లబ్ధిదారులకు పొనకంటి అమృతకు 62వేల500 రూ, వేం సంపత్ రెడ్డికి 23వేలు, పొనకంటి రమేష్ కు 21వేల500, మిరాల రమ్యకు 19వేలు, నేరెల్లి లక్ష్మికి 9వేలు రూ... చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మొత్తం గ్రామానికి 5 చెక్కులు పేరుమీద ఒక లక్ష 35 వేల రూపాయల చెక్కులు వచ్చాయని, పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించటం సంతోషకరమని అన్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిరాల శ్రీను, శివాలయ కమిటీ చైర్మెన్ సమ్మెట దేవేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళపల్లి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బారాజు వీరస్వామి, కొక్కరకొండ సురేష్, కొక్కరకొండ కుమార్ తదితరులు ఉన్నారు.

## కాటన్ సీజన్ వేళ ఆకస్మిక తనిఖీలు: మిల్లుల వెరిఫికేషన్ పై డి ఎం ఓ ఆరా



**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 15 :** కాటన్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మార్కెటింగ్ శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా జిల్లా మార్కెటింగ్ అధికారి డిఎమ్ఓ నాగరాజు ఈరోజు ఆఫీసును, కాటన్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆఫీసులోని రికార్డులను, లైసెన్సుల వివరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంత మందికి లైసెన్సులు ఉన్నాయి, రెన్యువల్ పరిస్థితి ఏంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. ఆఫీసులో ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో ఉండకూడదని, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాల ని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాటన్ కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డిఎంఓ నాగరాజు ను మార్కెట్ కమిటీ సన్మానించారు

## కేటీపీఎస్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 15(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచలోని కేటీపీఎస్‌లో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీపీఎస్‌లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొని విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంజనీరింగ్ రంగ అభివృద్ధికి విశ్వేశ్వరయ్య అందించిన సేవలను వక్తలు కొనియాడారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ అధికారులు, ఏఈలు, ఏడీఈలు, వివిధ విభాగాల ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం







2027 గోదావరి పుష్కరాలకు చెన్నూర్ లో 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 15, 2026 :** చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని, 2027 జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ లో పుష్కర ఘాట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నీటిపారుదల శాఖ అధికారి విష్ణు, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027 కొరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెన్నూర్ లో పుష్కరాలు, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు 70 కోట్ల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సుమారు 8 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్లు, స్నానపు గదులు, రహదారులు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పుష్కరాలకు దాదాపు 1 లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, పార్కింగ్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి రోడ్డుతో పాటు చెన్నూర్ పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, అంబేద్కర్ విగ్రహం నుంచి చెన్నూర్ వరకు సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ, లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, పేదలు, చిరు వ్యాపారులకు ప్రయోజనం కలిగేలా 1 కోటి 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద సుమారు 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగునీరు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూర్ పెద్ద చెరువును సుమారు 17 కోట్ల రూపాయలతో చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, శివ్వారం గోదావరి మొసళ్ల మడుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని, కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం, కోటిలింగాల, చెన్నూర్ లోని అంబ అగస్తేశ్వర ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పుష్కరాల నాటికి ఆలయాలు, పుష్కర ఘాట్లు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెన్నూర్ లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఈ నెలలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం పుష్కర ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో భూమిపూజ నిర్వహించారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బొక్కలగూడెంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పేద గౌడ కులస్తులలో ఇందిరమ్మ ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సన్న బియ్యం పంపిణీ తదితర అంశాలపై మంత్రి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని 5వ వార్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షేర్ ద విజన్ - ఖమ్మం సంస్థ ప్రతినిధి పి.నారాయణ అందజేసిన వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, క్రీడా సామాగ్రి లతో కూడిన కిట్లను జిల్లా కలెక్టర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, షేర్ ద విజన్ సంస్థ సభ్యుల తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రమైన త్రాగునీటి కొరకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, కాస్మెటిక్ ఛార్జీలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెస్ ఛార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెన్నూర్ లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూనిఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్‌కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణసేన రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా చంద్రకాంత్ కర్నాటి



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** వీతెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా కర్నాటి చంద్రకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కర్నాటి చంద్రకాంత్ పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా నియమింపజేసిన తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి యువతను బలోపేతం చేస్తూ పార్టీ నిర్మాణంలో శాయ శక్తుల కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో పార్టీని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ పనిచేస్తుందని ఆయన తెలిపారు. పార్టీ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని ఆయన కోరారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ తెలిపారు. మంగళవారం గంగారం ప్రాథమిక పాఠశాల వద్ద విద్యార్థులకు యూనిఫామ్, టై, షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు బాగా చదివి తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు రవి, పద్మ, దేవా, మోహన్ స్కూల్ టీచర్ సురేష్, మంజుల పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం: కలెక్టర్ అంకిత్

భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి...

ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్కానపల్లిలో భూరీ సర్వే పనులను సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించిన కలెక్టర్.. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ వివరాల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని ఆదేశించారు. సుమారు 120 మంది ఎంజాయర్లకు సంబంధించిన వివరాలను ఆర్ఐ సరిగా చెప్పలేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మల్కానపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్.. లబ్ధిదారుల వివరాలపై సరైన సమాచారం ఇవ్వలేకపోయిన ఎంపీడీవో వివేక్ చంద్రకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నబండిరేవులో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్.. నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని సూచించారు.

# అధికారులకు సహకరించాలి

ఎంపీడీవో శారదమ్మ..



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ఈనెల 16 నుండి 25 వరకు ఆసరా పెన్షన్ల ధ్రువీకరణ కోసం అధికారులు రావడం జరుగుతుంది ప్రజలు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో శారదమ్మ తెలిపారు. ధ్రువీకరణ కోసం వితంతు పెన్షన్, దివ్యాంగుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, తాటి, తాపీ పెన్షన్ల కోసం అధికారులు మండలంలోని గ్రామాలకు రానున్నారని అన్నారు. అర్హులైన లబ్దిదారులు సంబంధిత పత్రాలతో అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.

## టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నస్పూర్ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద అన్న ప్రసాద వితరణ





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 15 :** టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద అయిత తులసి భాయి కీ.శే. రాజయ్య, వారి కుమారుడు అయిత ప్రసాద్ పుణ్య దంపతుల చే మహా అన్న దానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి లో మహా అన్నదానం చేసిన అయిత తులసి భాయి కీ.శే. రాజయ్య, కుమారులు అయిత ప్రసాద్ పుణ్య దంపతులకు శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలపడం జరిగినది. మరియు టీఎన్జీవో హౌసింగ్ కాలనీ శ్రీ సిద్ధి వినాయక మండలి లో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు మధ్యాహ్నం మహా అన్నదానం మరియు సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగినది.తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేసిన అయిత తులసి బాయి కు సన్మానం చేయడం జరిగినది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంత రావు పొన్న మల్లయ్య శ్రీపతి బాపురావు బొడ్డు శ్రావణ్ కుమార్ భూముల రామ్మోహన్ సైశెట్ల మొండయ్య నాగేశ్వర రావు గుండేటి యోగేశ్వర్ తిరుపతి రెడ్డి సునీత రాజేందర్ టి.తిరుపతి ఎన్.సత్యనారాయణ టీఎన్జీవో కాలనీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ లయన్స్ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ లయన్స్ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ కంటి ఆసుపత్రి వైద్యాధికారి పుణ్య రాజు 29 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు వారిలో కంటి శుక్లాలు ఉన్న ఆరుగురిని గుర్తించి ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, జిల్లా చైర్మన్ లింగం,అధ్యక్షులు యాదగిరి గౌడ్,జీవన్ ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మీనగరంలో కలెక్టర్‌ను అడ్డుకున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి :** కూరపాటి దాసు లక్ష్మీనగరం ఎస్బిఐ బ్యాంకు సమీపంలో సోమవారంరాత్రి 7గంటల సమయంలో చర్ల నుండి వస్తున్న ఓవర్ లోడ్ ఇసుక లారీ ఢీకొని మద్ది రాము మృతి చెందారు ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను అడ్డుకొని. మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని, లక్ష్మీ నగరం రోడ్డుమీద రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మట్ట నరసింహారావులు మాట్లాడుతూ రోడ్లు వేసే వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ లిసిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం రోడ్డుపై కలెక్టర్‌ను అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ మరణానికి కారణమని మండిపడ్డారు. తక్షణమే ఇసుక లారీలు ఆపాలని భద్రాచలం నుండి వెంకటాపురం వరకు నూతన రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల భద్రాచలం దుమ్ముగూడెం చెర్ల వెంకటాపురం గ్రామాల ప్రజలు ఐక్యం చేసి రోడ్లమీద రాస్తారోకులు ధర్నాలు బందులు నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పాలకులను అధికారులను హెచ్చరించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తూ మరణించిన మద్ది రాము కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు

# గ్రామాలలో రోడ్ల సమస్యలను తీర్చాలి

నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 15, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** గ్రామాలలో పెండింగ్ లో ఉన్న రోడ్లను తక్షణమే ప్రారంభించాలని నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. మంగళవారం మహేశ్వరం గ్రామంలో పెండింగ్ లో ఉన్న వివిధ రోడ్ల పనులను ప్రారంభించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఈ ఈ కి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఎం ప్రాజెక్టు కింద మంజూరైన 12 రోడ్లు ఇప్పటివరకు ప్రారంభించలేదని అన్నారు. పనులు మంజూరైన కాగితాలకే పరిమితం కావడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గుంతల రోడ్లతో ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్లను త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు టి. యాదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేష్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యుడు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ సీతక్క ను కలిసిన ముప్కాల్ కేజీబీవీ పాఠశాల బృందం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : జిల్లా పర్యటనలో బాగంగా మోర్తాడ్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసి ముప్కాల్ కేజీబీవీ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం పాఠశాల ఎస్ఓ జి.వినోద తోటి ఉపాధ్యాయ బృందంతో కలిసి సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాలకు రోడ్డు మార్గం, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఆట స్థలం ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. అందుకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వినోద తెలిపారు.అదేవిధంగా కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మరో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జోరా గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** భీంగల్ మండలంలోని బెజ్జోరా గ్రామ పంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హత గల కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని పలువురు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాకేష్,నాయకులు శ్రీనివాస్, ప్రసాద్, కైలాస్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ వారి ఆధ్వర్యంలో ఈరోజు ఇంజనీర్స్ డే సందర్బంగా బాల్కొండ లోని పంచాయతీ రాజ్ కార్యాలయం లోని ఇంజనీర్లను శాలువా మరియు మెమెంటో లతో సత్కరించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బరిగేడి మల్లేష్, సెక్రటరీ తౌటు గంగాధర్, ట్రెసారర్ భూస రత్నాకర్ సభ్యులు చౌటి కిషన్, అలవాల వెంకటేశ్వర్లు,అందే వేంకటగిరి, సల్లగరిగే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతక్క సభకు బయలుదేరిన ముప్కాల్ మండల కాంగ్రెస్ శ్రేణులు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** పంచాయతీరాజ్ శాఖ మంత్రి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆధ్వర్యంలో మోర్తాడ్ లో నిర్వహించనున్న సభకు ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలువుదీరిన గణనాథులు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : ఓదెల జగదాంబ సెంటర్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు. మండలంలో 22 గ్రామాలలో వాడ వాడకు విద్యుత్ దీపాలతో ముస్తాబైన మండపాలల్లో ప్రత్యేక పూజలతో అంగరంగ వైభవంగా కొలువుదీరిన గణనాథులు నవరాత్రి ఉత్సవాలలో చిన్నా పెద్ద అని తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో గణపతిని నెలకొల్పినారు. మూడు రోజులు సెలవులు రావడంతో గ్రామాల్లోని ప్రతి ఇంటిలో పిల్లలతో గణేశుని పండగ వాతావరణం సంతరించుకుంది. మొదటిరోజు పోత్కాపల్లి గ్రామంలో మత సామరస్యం , సోదర భావానికి ప్రతీకగా ముస్లిం యువకుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ సేవకు పలువురు అభినందించినారు.

## రేషన్ డీలర్ల భీమారం మండల అధ్యక్షుడిగా పోడేటి శ్రీనివాస్



**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 15 :** భీమారం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా పోడేటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన కమిషన్లు, పంపిణీ విధానంలో ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపాడు. డీలర్ల హక్కుల కోసం అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపాడు.

# అంబేద్కర్‌ను అవమానిస్తూ పుస్తకం రచించడంపై అశ్వాపురంలో తీవ్ర నిరసన

హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి.. దేశ బహిష్కరణ చేయాలి -- మాల జేఏసీ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము) అశ్వాపురం, సెప్టెంబర్ 15** : మండల కేంద్రంలో మాల జేఏసీ నాయకులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయనను "కల్పిత నాయకుడు"గా పేర్కొంటూ పుస్తకం రచించడాన్ని నిరసిస్తూ మాల జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ గారి చరిత్రను, ఆయన చేసిన సామాజిక పోరాటాలను, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కీలక పాత్రను అవమానించే విధంగా పుస్తకం రాయడం అత్యంత అభ్యంతరకరమని నాయకులు పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజలకు ఆరాధ్యుడైన అంబేద్కర్‌ను కించపరిచే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, ఆయనపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను "కల్పిత నాయకుడు"గా పేర్కొంటూ రాసిన పుస్తకాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా హమారా ప్రసాద్ చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు...అంబేద్కర్ గారి గౌరవాన్ని కాపాడటం కోసం, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని మాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దెల అన్నపూర్ణ,తోటమళ్ళ నిర్మల చెలికాని శ్రీను,రావుల రాధమ్మ, మేకల భాస్కర్, జూపెల్లి ధ్రువ కుమార్, మోహన్ నాయక్, మంద రాంబాబు, తోట రమేష్,ఉండేటి రాజేష్, మేకల జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న బడికి తిరిగి వచ్చి జ్ఞాపకాల ఒడిలో మునిగిపోయిన షబ్బీర్ అలీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 15(పోరు తెలంగాణ న్యూస్) :** తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన కామారెడ్డి ముద్దుబిడ్డ ఒక మనిషి జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా... తనను తీర్చిదిద్దిన పాఠశాల జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తాను విద్యనభ్యసించిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తాను 1971లో విద్యనభ్యసించిన ఈ పాఠశాల తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. "నేను చదువుకున్న బడి ఇది. ఈ పాఠశాల నాకు కేవలం ఒక విద్యాలయం కాదు... నా జీవితానికి పునాది వేసిన ప్రదేశం. ఇక్కడి నుంచే నా ప్రయాణం ప్రారంభమైంది. అందుకే ఈ బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటి నుంచో ఉంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు. తాను ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తనతో కలిసి చదువుకున్న మిత్రులను, ఆ పాఠశాల జ్ఞాపకాలను ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. వీతాను చదువుకున్న పాఠశాలకు తిరిగి వచ్చి, అదే ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రస్తుత విద్యార్థులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తనతో కలిసి చదువుకున్న మిత్రులను ఎన్నో సంవత్సరాల తర్వాత అదే పాఠశాలలో కలుసుకోవడం మరపురాని అనుభూతిగా అభివర్ణించారు. భవనం మారుతుంది... కానీ ఈ బడి నాకు ఇచ్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి. వారు ఉన్నత స్థాయికి ఎదిగి, తమ పాఠశాలకు, తమ సమాజానికి తిరిగి సేవ చేయాలి" అని షబ్బీర్ అలీ ఆకాంక్షించారు. కామారెడ్డి బాయ్స్ స్కూల్ అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేశానని షబ్బీర్ అలీ తెలిపారు. పాత భవనాన్ని తొలగించి ఆధునిక ప్రమాణాలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నేటి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ విద్యా సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాలలు, విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక వసతులతో పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన వంతుగా కూడా సహకరిస్తానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. చదువు నేర్పిన బడికి మనం రుణపడి ఉంటాం. ఆ రుణాన్ని పూర్తిగా తీర్చలేకపోయినా... మనకు చేతనైనంత మంచి చేయడం ప్రతి పూర్వ విద్యార్థి బాధ్యత" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలి మాద్రి పృథ్వీరాజ్

నిత్యం ప్రజా సేవలో, ఇప్పుడు గణనాథుడి సేవలో మాద్రి పృథ్వీరాజ్.

పలు గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు.

నేతాజీ నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్ .





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 15 పటాన్‌చెరు:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హనుమాన్ వ్యాయామశాల, అంబేద్కర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జేపీ కాలనీ, రామ్ మందిర్ రోడ్డు, చైతన్య నగర్, అంబేద్కర్ యూత్, చాకలిబస్తీ, వర్తక సంఘం, గొల్ల బస్తి, శివాలయం, ప్రభు మందిర్, బండలగూడ ఒరిస్సా టీం, ఏకే ఈవెంట్స్, గోనెమ్మ బస్తి, ముదిరాజ్ బస్తి, మంజీరా క్యాంపస్, నర్ర బస్తి, కమ్మరి బస్తీ గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పృథ్వీరాజ్, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. పలు మండపాల నిర్వాహకులు పృథ్వీరాజ్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం నేతాజీ నగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించేలా ఉండాలని పృథ్వీరాజ్ ని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నారంలో రెవెన్యూ రీ-సర్వే పనుల పరిశీలన!

క్షేత్రస్థాయిలో పురోగతిని సమీక్షించిన జేసీ వేణుగోపాల్

భూ వివరాల నమోదు ప్రక్రియలో పారదర్శకత పాటించాలి: జాయింట్ కలెక్టర్

రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా సర్వే పక్కాగా పూర్తి చేయాలని ఆదేశం




**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గ ప్రతినిధి వల్లెపోగు రాము) మణుగూరు సెప్టెంబర్ 15 :-** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో జరుగుతున్న సమగ్ర రెవెన్యూ రీ-సర్వే పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. మంగళవారం అన్నారంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను నేరుగా పరిశీలించిన ఆయన, భూముల సరిహద్దుల గుర్తింపు, డిజిటల్ కొలతలు, భూ యజమానుల రికార్డుల నమోదు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**భూ రికార్డుల నమోదు పక్కాగా ఉండాలి -- జేసీ వేణుగోపాల్**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ సర్వే సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా భూ వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. సరిహద్దు వివాదాలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో భూ యజమానుల సమక్షంలోనే కొలతలు వేయాలని, రైతుల అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగుతున్న ఈ రీ-సర్వే ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ నరేష్, మండల సర్వేయర్ నరేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, స్థానిక రెవెన్యూ సిబ్బంది, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన కంజర్ల కృష్ణమూర్తి.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 15 :** భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ మరియు కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి మరియు బిజెపి నాయకురాలు సునంద కృష్ణమూర్తి వినాయక చవితి పండుగ సందర్భంగా భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ కాలనీలో మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నంద రెడ్డి, రాములు, శశిధర్ ఎల్లారెడ్డి, సాయి వెంకట హర్షా,రాజేందర్ చారి, వంశీ మరియు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ భారతీ నగర్ డివిజన్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి,అందరినీ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు, మట్టి గణపతిని పూజించి మన పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని, అవి నాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ తమ చేపట్టే కార్యక్రమాలు విజయాలు సాధించాలని కోరుకున్నారు.

## మోదీ ప్రభుత్వ 25 ఏళ్ల పూర్తి సందర్భంగా సేవా సంకల్ప అభియాన్

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు కార్యక్రమాలు......



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిర్పూర్ శాసనసభ్యుడు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు.నరేంద్ర మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 17న సాయంత్రం మోదీ క్షేమం కోరుతూ ప్రతి ఇంట్లో దీపం వెలిగించాలని కోరారు. అక్టోబర్ 7 వరకు పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, కళాజాతల ద్వారా ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్ మిలన్ కార్యక్రమం ద్వారా తల్లులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానిస్తామని, లబ్ధిదారుల వీడియోలు, రీల్స్, ఫోటోలు సేకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని చెప్పారు. అక్టోబర్ 7న సేవజ్యోతి యాత్ర, టార్చ్ ర్యాలీలు నిర్వహిస్తామని, ప్రధాన కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్లపై మోదీ ప్రసంగాలు ప్రదర్శిస్తామని తెలిపారు. రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమం, వైద్య శిబిరాలు, ఫిట్ ఇండియా స్పోర్ట్స్ సెషన్, నీటి సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ అవగాహన వంటి సేవా కార్యక్రమాలను భాజపా నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా ఇన్‌చార్జ్ నామని మహేష్, జిల్లా భాజపా అధ్యక్షుడు ధోనీ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీకి శాంతి ర్యాలీ

17న జరిగే ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి.

ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి..

గౌరవాధ్యక్షుడు కర్నాటి మనో హర్..





**మహేశ్వరం, సెప్టెంబర్ 15, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరుతూ సెప్టెంబర్ 17న మహేశ్వరం నుండి ఫ్యూచర్ సిటీ వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ఫ్యూచర్ సిటీ జేఏసీ ఛైర్మన్ వత్తుల రఘుపతి, గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు మహేశ్వరం మండల కేంద్రానికి చేరుకుని, అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ర్యాలీగా వెళ్లి ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక్‌కు (ఎఫ్‌సీడీఏ) వినతిపత్రం అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఇటీవల తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. గ్రామాల విలీనానికి కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు తీర్మానాలు ఇస్తారని ఎదురుచూశామని వారు తీర్మానాలు ఇచ్చినా ఇవ్వకపోయినా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తామని కేఎల్ఆర్ ప్రకటించారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ ఇంతకుముందు ప్రకటించిన సెప్టెంబర్ 17న ఫ్యూచర్ సిటీ ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలన్న ప్రజల ఆకాంక్షకు కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించినందుకు జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ అంశంపై తదుపరి చర్యల్లో భాగంగా సెప్టెంబర్ 17న మహేశ్వరం మండల కేంద్రం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ర్యాలీ నిర్వహించి, కేఎల్ఆర్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున రాజకీయాలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మహిళా ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





రూ.4.78 కోట్లతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్( సఖి నివాస్ సెంటర్) ప్రారంభం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15. (పోరు తెలంగాణ న్యూస్:) :** మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుంది: షబ్బీర్ అలీ కామారెడ్డి పట్టణంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం రూ.4.78 కోట్ల వ్యయంతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ రాష్ట్ర మంత్రి సీతక్క జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు సురక్షితమైన వసతి సదుపాయాలు ఎంతో అవసరమని అన్నారు. కామారెడ్డిలో రూ.4.78 కోట్లతో నిర్మించిన ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ వల్ల వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మహిళలు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉద్యోగాలు నిర్వహించే సమయంలో వసతి, భద్రత, రవాణా వంటి అంశాలు వారికి ప్రధాన సమస్యలుగా ఉంటాయని, ఆ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. "మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావాలి. ఉద్యోగాలు, విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని తమ కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మహిళలకు భద్రతతో కూడిన వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ హాస్టల్ ఆ లక్ష్యానికి ఒక మంచి ఉదాహరణ" అని షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళలు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, క్రీడలు, మహిళా సంక్షేమం తదితర రంగాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం పోలీస్, రెవెన్యూ, శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె.హరిత సమీక్ష సమావేశం నిర్వహించారు. మిషన్ వాత్సల్య కార్యక్రమం కింద బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కె.హరిత సూచించారు. బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలపై తల్లిదండ్రులకు వివరించాలని, కిశోర బాలికల సాధికారతను పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లైంగిక వేధింపులు, అశ్లీల చిత్రాల కోసం పిల్లలను ఉపయోగించేవారిని గుర్తించి పోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి సర్పంచ్‌లు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేయాలని తెలిపారు. అనంతరం మన అంగన్వాడీ -- మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 9వ పోషణ మాసంపై సమీక్షించారు. ఈ నెల 9 నుంచి వచ్చే నెల 8 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలని, మూడేళ్లలోపు పిల్లలందరూ అంగన్వాడీల్లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పప్పు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో కూడిన అనుబంధ పోషకాహారం అందించాలని సూచిస్తూ పోషణ మాసం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి, డీసీపీఓ మహేష్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి రాందాస్, సీడీపీఓలు, సఖి-బాలల రక్షణ సిబ్బంది, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బెజ్జూర్‌లో సర్పంచ్ దాడి ఘటన

ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా....

సర్పంచ్ తొలగింపు డిమాండ్....





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సలుగుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీహరి, తన కుమారులు, ఇద్దరు అనుచరులతో కలిసి శుక్రవారం సాయంత్రం మల్టీపర్పస్ వర్కర్ సత్తయ్యపై దాడి చేశారని, ఇందులో తీవ్ర గాయాలు అయ్యాయని ధర్నాలో ఆరోపించారు. అడ్డుకోబోయిన సత్తయ్య కూతురిని కూడా కొట్టారని, ఉప సర్పంచ్ ఇంటి ముందు కూడా దాడి చేశారని తెలిపారు. 2018 పంచాయతీ చట్ట ప్రకారం విధి నిర్లక్ష్యం, చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడిన సర్పంచ్‌ను తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని గుర్తు చేస్తూ, సర్పంచ్ శ్రీహరిని వెంటనే పదవి నుంచి తొలగించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మోరేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి పెరిక శ్రీకాంత్ డిమాండ్ చేశారు. డిమాండ్ నెరవేరకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అజిత్, వసంత్, మండలంలోని పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం ప్రెస్ క్లబ్‌కు నూతన సారథ్యం..!



భీమారం మండల ప్రెస్ క్లబ్ ఇంచార్జి అధ్యక్షుడిగా కాసిపేట రవి బాధ్యతలు చేపట్టారు. క్లబ్ నియమ నిబంధనలను అనుసరించి పాత పాలకవర్గాన్ని రద్దు చేసి, క్లబ్ ఇన్చార్జిగా కాసిపేట రవికి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ గౌరవం, ప్రతిష్ఠను కాపాడుతూ సభ్యులందరినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయడం, క్లబ్‌లో క్రమశిక్షణను పాటించేలా చర్యలు తీసుకోవడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్లబ్ నిర్ణయాలు, నియమ నిబంధనలకు ప్రతి సభ్యుడు కట్టుబడి ఉండాలని సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి ప్రతిష్ఠాపన

మామిళ్లగూడెం మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణహిత వినాయక విగ్రహం ఏర్పాటు



**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,సెప్టెంబర్ 15 :** మామిళ్లగూడెం మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి గణపతిని ప్రతిష్ఠించడం అభినందనీయమని కమిటీ సభ్యులు తెలిపారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రోత్సహించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు పర్యావరణహిత గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## బాలికపై అత్యాచార ఘటన ఖండన

నిందితుడికి కఠిన శిక్ష విధించాలని ఏఐడీడబ్ల్యూఏ,వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ .....




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఐదేళ్ల బాలికపై మేనమామ అత్యాచారానికి పాల్పడిన ఘటనను ఖండిస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏఐడీడబ్ల్యూఏ), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మంగళవారం డీఎస్పీకి వినతిపత్రం అందజేశాయి. నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని, బాలికకు రక్షణ కల్పించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగజ్‌నగర్ ప్రాంతంలో మద్యం, గంజాయి విక్రయాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళలు, బాలికల భద్రతపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐడీడబ్ల్యూఏ ప్రధాన కార్యదర్శి దుర్గం అనిత, కోశాధికారి షహీన్ సుల్తానా, జిల్లా కమిటీ సభ్యురాలు సులోచన, తెలంగాణ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి పురుషోత్తం రావు 27వ వర్ధంతి

చిత్రపటం,విగ్రహానికి ఎమ్మెల్యే హరీష్ బాబు నివాళి.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు 27వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి, నౌగాం బస్తీలోని విగ్రహానికి సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. పురుషోత్తం రావు ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు మనోహర్ గౌడ్, పాల్వాయి సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో వినాయక చవితి పూజలు

ఎస్పీ నితికా పంత్ చేతుల మీదుగా తొలి పూజలు.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ స్వయంగా వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి తొలి పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరగాలని కోరుకుంటూ, జిల్లా ప్రజలకు వినాయక చవితి, గణపతి నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సమయంలో పోలీసుల సూచనలు పాటించాలని, ప్రతిమల నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ ఎన్. వామనమూర్తి, ఆర్ఐ ఎంటీఓ అంజన్న, ఆర్ఎస్ఐ లవన్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా *DPO అనూష ని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళ సర్పంచులు



**కొత్తగూడెం సెప్టెంబర్ 15 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ డిడీ పీ ఓ శ్రీమతి అనుషాలిని బూర్గంపాడు మండల మహిళసర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అంశాలతో పాటు, మండలంలోని గ్రామపంచాయతీల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై డిపిఓ అనుషా తో సర్పంచులు మర్యాదపూర్వకంగా చర్చించారు. గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పరిపాలనలో ప్రజాప్రతినిధులు అధికారుల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టి నగర్ సర్పంచ్ బానోత్ పద్మ మొరంపల్లి బంజర్ బొర్రా సుభద్ర బూర్గంపాడు మండలంలోని పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## రెబ్బెన,వాంకిడి కెరమెరి మండలాల సర్పంచులతో ఆత్రం సుగుణక్క ప్రత్యేక సమావేశాలు

గ్రామాభివృద్ధిపై చర్చ.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 15: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది,:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలోం, వాంకిడి, కెరమెరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. మూడు మండలాల సర్పంచులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం సహా మౌలిక వసతుల కల్పనపై చర్చించి, స్థానిక సమస్యలను సర్పంచుల నుంచి తెలుసుకున్నారు. అభివృద్ధి నిధుల మంజూరు కోసం ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి కృషి చేస్తానని, గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆత్రం సుగుణక్క సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు రాపర్తి మూరలి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు బయలుదేరేటప్పుడు ఆగినప్పుడు ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా?



రైలు ఇంజిన్ ముందుకు లాగడం ప్రారంభించినప్పుడు లేదా డ్రైవర్ బ్రేక్ వేసినప్పుడు, ఆ ఒత్తిడి/బలం క్షణాల్లో ఒక కోచ్ నుండి తదుపరి కోచ్‌కి వేగంగా చేరుకుంటుంది. ఈ వేగవంతమైన శక్తి ప్రసారం వల్ల ప్రయాణికులకు జరక్ లేదా ఆకస్మిక కదలిక.. ప్రస్తుతం భారతీయ రైల్వేలలో పాత ICF (Integral Coach Factory) బోగీల స్థానంలో అత్యంత ఆధునికమైన LHB (Linke-Hofmann-Busch) కోచ్‌లను ఉపయోగిస్తున్నారు. ఇవి ప్రయాణికులకు సురక్షితమైనవి. అలాగే ప్రమాదాల సమయంలో తక్కువ నష్టం కలిగించేలా రూపొందించింది రైల్వే. అయితే, ఈ ఎల్‌హెచ్‌బీ (LHB) కోచ్‌లలో ప్రయాణించేటప్పుడు రైలు స్టేషన్ నుండి బయలుదేరేటప్పుడు లేదా బ్రేక్ వేసి ఆగే సమయంలో ప్రయాణికులు తీవ్రమైన జరక్ (వణుకు)ని అనుభవిస్తుంటారు. రైలు బయలుదేరినప్పుడు లేదా ఆగినప్పుడు ఎల్‌హెచ్‌బీ కోచ్‌లలో చాలా మంది ప్రయాణికులు ఎక్కువ కుదుపులను అనుభవిస్తారు. దీనికి ప్రధాన కారణాలలో ఒకటి ఎల్‌హెచ్‌బీ కోచ్‌లకు, పాత ICF కోచ్‌లకు మధ్య ఉన్న వ్యత్యాసం. సాధారణంగా,ఎల్‌హెచ్‌బీ కోచ్‌లలో టైట్-లాక్ జదీజ లేదా సెంటర్ బఫర్ కప్లర్‌ను ఉపయోగిస్తారు. ఈ వ్యవస్థలో కోచ్‌ల మధ్య వదులు చాలా తక్కువగా ఉంటుంది. ఫలితంగా, రైలు కదలడం ప్రారంభించిన వెంటనే ఇంజిన్ లాగే శక్తి లేదా అది ఆగినప్పుడు బ్రేకుల ప్రభావం త్వరగా తర్వాతి కోచ్‌లకు చేరుతుంది. అందుకే ఈ కుదుపులు ప్రయాణికులకు తరచుగా మరింత తీవ్రంగా అనిపిస్తాయి. అయితే, ఈ కప్లింగ్ సిస్టమ్ కేవలం ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే రూపొందించలేదు. దీని అతి ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి భద్రతను పెంచడం. ప్రమాదం జరిగినప్పుడు కోచ్‌లు ఒకదానిపై ఒకటి ఎక్కే ప్రమాదాన్ని తగ్గించడంలో జదీజ యాంటీ-క్లైంబింగ్ సిస్టమ్ సహాయపడుతుంది. ఈ భద్రతా ఫీచర్ ముఖ్యంగా హై-స్పీడ్ రైళ్ల విషయంలో చాలా ముఖ్యం.రైలు ఇంజిన్ ముందుకు లాగడం ప్రారంభించినప్పుడు లేదా డ్రైవర్ బ్రేక్ వేసినప్పుడు, ఆ ఒత్తిడి/బలం క్షణాల్లో ఒక కోచ్ నుండి తదుపరి కోచ్‌కి వేగంగా చేరుకుంటుంది. ఈ వేగవంతమైన శక్తి ప్రసారం వల్ల ప్రయాణికులకు జరక్ లేదా ఆకస్మిక కదలిక మరింత తీవ్రంగా అనిపిస్తుంది.

## 20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



రాబోయే 20 ఏళ్లలో ఆర్థికంగా స్థిరపడాలంటే ముందుగానే గోల్ బేస్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపొందించుకోవడం కీలకం. ఇల్లు, పిల్లల చదువు, వివాహం, రిటైర్మెంట్ వంటి ప్రతి లక్ష్యానికి ఎంత మొత్తం అవసరం, ఎప్పుడు అవసరం అనేది అంచనా వేసి పెట్టుబడులు పెట్టాలి. ద్రవ్యోల్బణం, పెట్టుబడి కాలవ్యవధి, రిస్క్ సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రణాళికను రూపొందించి, ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడులను పెంచడం ద్వారా దీర్ఘకాలంలో మెరుగైన ఆర్థిక భద్రత సాధించవచ్చు. భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

**భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత**

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి. అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

**ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు**

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

**రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం**

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం బీమా కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

**ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి**

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

**ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి**

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు.

## SBI డెబిట్ కార్డ్ యాక్టివేషన్ చేసుకోవడానికి ఇన్ని మార్గాలు ఉంటాయని మీకు తెలుసా? ఎవ్వరు చెప్పని ఇన్ఫర్మేషన్..!




మీ SBI డెబిట్ కార్డును యాక్టివేట్ చేసుకోవడం చాలా త్వరితమైన, సులభమైన ప్రక్రియ. మీరు కొత్త SBI ATM/డెబిట్ కార్డును పొందినా, రీప్లేస్‌మెంట్ కార్డును పొందినా, లేదా మీరు కార్డును నిష్క్రియంగా ఉంచడం వలన అది బ్లాక్ చేసినా, స్టేట్ బ్యాంక్ ఆఫ్.. మీ SBI డెబిట్ కార్డును యాక్టివేట్ చేసుకోవడం చాలా త్వరితమైన, సులభమైన ప్రక్రియ. మీరు కొత్త SBI ATM/డెబిట్ కార్డును పొందినా, రీప్లేస్‌మెంట్ కార్డును పొందినా, లేదా మీరు కార్డును నిష్క్రియంగా ఉంచడం వలన అది బ్లాక్ చేసినా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దానిని యాక్టివేట్ చేసుకోవడానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా అనేక సులభమైన మార్గాలను అందిస్తుంది.

SBI డెబిట్ కార్డును ఎప్పుడు యాక్టివేట్ చేసుకోవాలి?

మీరు ఈ కింది సందర్భాలలో మీ ఎస్‌బీఐ డెబిట్ కార్డును యాక్టివేట్ చేసుకోవాలి:

ఖాతా తెరిచిన తర్వాత కొత్త ఎస్‌బిఐ డెబిట్ కార్డ్ జారీ చేసినప్పుడు

రీప్లేస్‌మెంట్ కార్డ్ (గడువు ముగిసిన, పాడైన లేదా పోగొట్టుకున్న కార్డ్)ఉపయోగించకపోవడం వల్ల కార్డ్ నిలిపివేసినప్పుడు

అప్‌గ్రేడ్ (క్లాసిక్, గ్లోబల్, ప్లాటినం, మొదలైనవి) తర్వాత కార్డు తిరిగి జారీ చేసినప్పుడు

యాక్టివేషన్ లేకుండా, మీరు ఈ కార్డును ఏటీఎం విత్‌డ్రాయల్స్, పీఓఎస్ లావాదేవీలు లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం ఉపయోగించలేరు.

SBI డెబిట్ కార్డును యాక్టివేట్ చేసే పద్ధతులు

SBI ATM (అతి వేగవంతమైన పద్ధతి)

యోనో ఎస్‌బిఐ యాప్

ఎస్‌బిఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్

SMS యాక్టివేషన్

బ్యాంకును సందర్శించి (ఆఫ్‌లైన్)

SBI ATMలో SBI డెబిట్ కార్డ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

మీ SBI డెబిట్ కార్డును యాక్టివేట్ చేసుకోవడానికి ఇది అత్యంత వేగవంతమైన, సులభమైన మార్గం.

ఏదైనా SBI ATMని సందర్శించండి

మీ SBI డెబిట్ కార్డును చొప్పించండి

Select »»Create PINµµ శీతీ »»Green PINµµ అనే ఆప్షన్‌లను ఎంచుకోండి

మీ ఖాతా నంబర్‌ను నమోదు చేయండి

మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఔూని నమోదు చేయండి

మీ కొత్త-ాూవీ పిన్‌ను సెట్ చేసుకోండి

మీ SBI డెబిట్ కార్డ్ తక్షణమే యాక్టివేట్ అవుతుంది.

యోనో యాప్ ద్వారా..

YONO SBI యాప్‌ను ఓపెన్ చేయండి

MPIN లేదా ఆధారాలను ఉపయోగించి లాగిన్ చేయండి

సర్వీస్ రిక్వెస్ట్, డెబిట్ కార్డ్ సర్వీసులకు వెళ్లండి

ATM పిన్‌ను రూపొందించు/మార్చు ఎంపికను ఎంచుకోండి

మీ ఖాతా, కార్డును ఎంచుకోండి

OTP" నమోదు చేసి, మీSBI ని సెట్ చేసుకోండి

కార్డు యాక్టివేషన్ నిమిషాల్లో పూర్తవుతుంది.

ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..

SBI ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను సందర్శించండి

మీ ఖాతాలోకి లాగిన్ అవ్వండి

ఇ-సర్వీస్‌లు ? ఏటీఎం కార్డు సేవలకు వెళ్లండి

ATM పిన్‌ను రూపొందించు క్లిక్ చేయండి

ఖాతా వివరాలు, ఔూని నమోదు చేయండి

కొత్త పిన్‌ను సెట్ చేయండి

ాూమీ ద్వారా SBI డెబిట్ కార్డ్‌ను యాక్టివేట్ చేసుకోండి:

మీకు ఇంటర్నెట్ సదుపాయం లేకపోతే ఈ ఎంపిక ఉపయోగపడుతుంది.

మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి కింది ఫార్మాట్‌లో ాూమీ పంపండి:

పిన్ డెబిట్ కార్డ్ చివరి 4 అంకెలు ఖాతా సంఖ్య చివరి 4 అంకెలు

567676 కు పంపండి

మీకు ఒక ఔూ వస్తుంది. మీ ాా×చీను సెట్ చేసుకొని, కార్డును యాక్టివేట్ చేసుకోవడానికి ఈ ఔూని ఏదైనా ాదీ× ాూవీలో ఉపయోగించండి.

బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా ఎస్‌బీఐ డెబిట్ కార్డ్‌ను యాక్టివేట్ చేసుకోండి:

పైన పేర్కొన్న పద్ధతులేవీ పని చేయకపోతే:

మీ సమీపంలోని ఎస్‌బీఐని సందర్శించండి

గుర్తింపు పత్రం, డెబిట్ కార్డును వెంట ఉంచుకోండి

కౌంటర్ వద్ద డెబిట్ కార్డ్ యాక్టివేషన్ కోసం అభ్యర్థించండి

ాదీ× డెబిట్ కార్డ్ యాక్టివేషన్‌కు ఎంత సమయం పడుతుంది?

ATM / YONO / ఇంటర్నెట్ బ్యాంకింగ్: తక్షణమే (నిమిషాల్లో)

SMS పద్ధతి: అదే రోజు

బ్రాంచ్ సందర్శన: 1--2 పని దినాలు

SBI డెబిట్ కార్డ్ యాక్టివేషన్ విఫలమవడానికి సాధారణ కారణాలు

మొబైల్ నంబర్ బ్యాంక్ ఖాతాతో అనుసంధానం లేకపోవడం.

తప్పు ఖాతా లేదా కార్డ్ వివరాలు.

## బంగారం, వెండి ధరలకు భారీ షాక్.. MCXలో ఎందుకు పడిపోతున్నాయంటే?

ప్రస్తుతం బంగారం, వెండి మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక డేటా, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు, డాలర్ కదలికలు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా.. బంగారం, వెండి ధరలు ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన తర్వాత ఇప్పుడు కొంత ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. దేశీయ కమోడిటీ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో గోల్డ్, సిల్వర్ ఫ్యూచర్స్ రేట్లు భారీగా తగ్గిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, పెట్టుబడిదారుల ప్రాఫిట్ బుకింగ్ వంటి అంశాలు బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో అక్టోబర్ గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు రూ.530 (0.35%) తగ్గి రూ.1.50 లక్షలకు చేరగా, డిసెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ.1,411 (0.61%) తగ్గి రూ.2.31 లక్షలకు చేరాయి. ప్రపంచవ్యాప్తంగా, గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 0.22% తగ్గి ది4,290.06 వద్ద ఉండగా, సిల్వర్ ఔన్సుకు 0.27% తగ్గి ది63.05 వద్ద ట్రేడవుతోంది. డాలర్, యూఎస్ ట్రెజరీ ఈల్డ్స్ బలంగా కొనసాగుతుండగా, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు నిర్ణయంపై అంచనాలు విలువైన లోహాలలో అస్థిరతను పెంచడంతో తాజా క్షీణత నమోదైంది. ఆనంద్ రాఠీ షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్‌లో కమోడిటీస్, కరెన్సీస్ రీసెర్చ్ అనలిస్ట్ అయిన వేదికా నర్వేకర్, బంగారం 'కొత్త ఒత్తిడి'లో ఉందని, స్పాట్ ధరలు 0.77% తగ్గి ఔన్సుకు సుమారు ది4,266 వద్ద ఉన్నాయని అన్నారు. ఆగస్టు చివరిలో ది4,700 దాటిన తర్వాత బంగారం ఐదు వారాల కనిష్ట స్థాయికి పడిపోయిందని, ఈ నెలలో 3% కంటే ఎక్కువ తగ్గిందని చెప్పారు. బంగారం 10 గ్రాములకు సుమారు రూ.1.50 లక్షల స్థాయిలో కొనసాగుతుండగా, వెండి కిలోకు రూ.2.30 లక్షల పైన ఉంది.

**బంగారం ధర ఎందుకు తగ్గుతోంది?**

బంగారం ధరలపై ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అమెరికా డాలర్ బలపడటం, బాండ్ ఈల్డ్స్‌లో మార్పులు, వడ్డీ రేట్లపై అంచనాలు వంటి అంశాలు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారం ఎలాంటి వడ్డీ ఆదాయాన్ని ఇవ్వని ఆస్తి కావడంతో, వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండే సమయంలో పెట్టుబడిదారులు ఇతర ఆదాయాన్ని ఇచ్చే పెట్టుబడుల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుంది. దీంతో బంగారంపై డిమాండ్ తగ్గితే ధరలు కూడా ఒత్తిడికి గురవుతాయి.




**వెండిపై మరింత ప్రభావం**

బంగారంతో పోలిస్తే వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే వెండి కేవలం విలువైన లోహం మాత్రమే కాదు.. పారిశ్రామిక అవసరాల్లో కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు. ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, తయారీ రంగాల్లో వెండికి డిమాండ్ ఉంటుంది. ప్రపంచ ఆర్థిక వృద్ధిపై ఆందోళనలు పెరిగితే పారిశ్రామిక డిమాండ్ తగ్గుతుందనే అంచనాలు వెండి ధరలపై ప్రభావం చూపుతాయి.

**ప్రాఫిట్ బుకింగ్ కూడా ఒక కారణమే**

బంగారం, వెండి ధరలు గతంలో భారీగా పెరిగిన నేపథ్యంలో కొంతమంది ఇన్వెస్టర్లు తమ లాభాలను బుక్ చేసుకునే అవకాశం ఉంది. ధరలు గరిష్ఠ స్థాయిలకు చేరిన తర్వాత ఇలాంటి ప్రాఫిట్ బుకింగ్ కనిపిస్తే మార్కెట్‌లో తాత్కాలికంగా అమ్మకాల ఒత్తిడి పెరుగుతుంది. ఇటీవలి వీజశ కదలికల్లో కూడా బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గినట్లు మార్కెట్ నివేదికలు పేర్కొంటున్నాయి.

**ఇకపై బంగారం ధరలు ఎలా ఉండొచ్చు?**

ప్రస్తుతం బంగారం, వెండి మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక డేటా, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు, డాలర్ కదలికలు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారానికి మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. మరోవైపు డాలర్ బలపడటం, వడ్డీ రేట్లపై కఠిన వైఖరి కొనసాగితే బంగారం, వెండిపై మరింత ఒత్తిడి రావచ్చు.

**బంగారం కొనాలనుకునేవారికి ఇదే సరైన సమయమా?**

ధరలు తగ్గిన వెంటనే కొనుగోలు చేయాలా లేదా మరింత తగ్గుతాయా అనేది ఖచ్చితంగా చెప్పడం కష్టం. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులను బట్టి బంగారం ధరల్లో మరోసారి భారీ మార్పులు రావచ్చు. అందువల్ల కేవలం ఒకరోజు ధర తగ్గిందనే కారణంతో తొందరపడి పెట్టుబడి పెట్టకుండా, మీ అవసరం, పెట్టుబడి లక్ష్యం, రిస్క్ సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడం మంచిది.బంగారం, వెండి ధరలు మార్కెట్ పరిస్థితులను బట్టి నిరంతరం మారుతుంటాయి. పై సమాచారం అవగాహన కోసం మాత్రమే; ఇది పెట్టుబడి సలహా కాదు.

## హైదరాబాద్ ట్రాఫిక్, కాలుష్యానికి చెక్ నగరానికి నలువైపులా కొత్త బస్ టెర్మినల్స్ కీలక ప్రకటన చేసిన మంత్రి పొన్నం!



హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ.. హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి హైదరాబాద్‌లోకి వచ్చే దూరప్రాంత, అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి రాకుండా ఆయా దిశల్లో ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దీంతో నగరంలోకి వచ్చే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు.

ప్రైవేట్ బస్సుల ఇష్టానుసారం:

హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రి సమయాల్లో రోడ్లపైకి పెద్ద సంఖ్యలో రావడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు కాలుష్యం కూడా పెరుగుతోందని మంత్రి తెలిపారు.ఈ సమస్యకు పరిష్కారంగా ప్రైవేట్ బస్సులను కూడా నిర్దేశిత బస్ టెర్మినల్స్ ద్వారా నిర్వహించే విధానంపై ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. అవసరమైన నిబంధనల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు చేస్తూ టెర్మినల్స్‌ను వినియోగించుకునే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ దూరప్రాంత బస్సులు నగరంలోని రద్దీ ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధానం అమలులోకి వస్తే నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.గాజులరామారం ప్రాంతంలో సుమారు 100 ఎకరాలు, శంషాబాద్ వైపు సుమారు 150 ఎకరాల భూమిని బస్ టెర్మినల్ అవసరాలకు కేటాయించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని టెర్మినల్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రయాణికులకు వేచి ఉండే ప్రదేశాలు, పార్కింగ్, కనెక్టివిటీ తదితర సౌకర్యాలను కల్పించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు.

2,200 ఎలక్ట్రిక్ బస్సులతో ప్రజా రవాణాకు మరింత బలం

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రానున్న 2,200 ఎలక్ట్రిక్ బస్సులను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు.కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన సిటీ బస్ కనెక్టివిటీ కల్పించడంతో పాటు, బస్ టెర్మినల్స్ నుంచి నగరంలోని ప్రతి ప్రాంతానికి ప్రయాణికులు సులభంగా చేరుకునేలా రూట్లను రూపొందించనున్నట్లు తెలిపారు. టెర్మినల్ ఆధారిత ప్రజా రవాణా వ్యవస్థతో నగరంలోకి వచ్చే బస్సుల సంఖ్యను నియంత్రించడంతో పాటు, ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ప్రజా రవాణా మార్గాలను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు.

ట్రాఫిక్, కాలుష్య నియంత్రణకు కీలక అడుగు

హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే విధానం వల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహన కాలుష్యం కూడా తగ్గుతుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌ను మరింత సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## నీలి రంగు అరటి పండ్లు నిజమేనా..? ఇవి అసలు ఉన్నాయా..? ఎలాంటి లాభాలను అందిస్తాయి..?





సోషల్ మీడియాలో వస్తున్న ఫొటోలు లేదా వీడియోల్లో అసలు నిజం ఎంత ఉంది.. అన్న విషయం ఎవరికీ తెలియడం లేదు. చాలా మంది ఫేక్ ఫొటోలు, వీడియోలను కూడా నిజమే అని నమ్మి బోల్తా పడుతున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు సైతం ఫేక్ ఫొటోలు, వీడియోలు, అసలు వాటికి తేడా గుర్తించలేకపోతున్నాయి. అయితే అలా ఈ మధ్య కాలంలో వైరల్ అయిన చాలా ఫొటోల్లో నీలి రంగు అరటి పండ్ల ఫొటో కూడా ఒకటి. ఈ అరటి పండ్లను బ్లూ జావా అరటి పండ్లని అంటారని, ఈ రంగులో ఉన్న పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చాలా మంది సోషల్ మీడియాలో నీలి రంగులో ఉన్న అరటి పండ్ల ఫొటోలను షేర్ చేస్తున్నారు. అయితే ఫ్యాక్ట్ చెక్ సంస్థలు చెబుతున్న ప్రకారం ఆ ఫొటోలు నిజమైనవి కావని, అవి మార్ఫింగ్ చేయబడ్డాయని తేలింది.

### సోషల్ మీడియా ఫొటోలు అసలువి కావు..

నీలి రంగు అరటి పండ్లు ఉన్నాయి. కానీ అవి మరీ అంత నీలి రంగులో ఉండవు. ఆకుపచ్చ రంగుపై కాస్త నీలి రంగు కోటింగ్ వేస్తే ఎలా ఉంటుందో ఆ పండ్లు అలా ఉంటాయి. ఇక ఆ పండ్లు పండే కొద్దీ మీద తొక్క పసుపు రంగులోకి మారుతుంది. సాధారణ అరటి పండ్లలాగే ఆ తొక్క కూడా పసుపు రంగులో ఉంటుంది. కానీ లోపల గుజ్జు మాత్రం ఐస్ క్రీమ్‌లా చాలా మెత్తగా మారుతుంది. దీంతో బ్లూ జావా అరటి పండ్లనే ఐస్ క్రీమ్ అరటి పండ్లు అని కూడా పిలుస్తారు. సాధారణ అరటి పండ్లతో పోలిస్తే వీటి గుజ్జు చాలా మెత్తగా ఉంటుంది. ఐస్ క్రీమ్ ఫ్లేవర్‌ను కలిగి ఉంటుంది. కనుకనే ఈ అరటి పండ్లను ఐస్ క్రీమ్ బనానాస్ అని కూడా పిలుస్తారు. అంతేకానీ ఈ పండ్ల తొక్క లేదా లోపలి గుజ్జు చిత్రాల్లో చూపించినట్లు నిజంగానే నీలి రంగులో ఉండదు. కొందరు యూజర్లు నెటిజన్లను తప్పుదోవ పట్టించేందుకే సాధారణ అరటి పండ్లను ఫొటోషాప్ చేసి అలా నెట్‌లో వైరల్ చేశారని ఫ్యాక్ట్ చెక్ సంస్థలు తేల్చాయి.

### ఆగ్నేయాసియాలో సాగు ఎక్కువ..

ఇక బ్లూ జావా అరటి పండ్లు కేవలం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. ఆగ్నేయ ఆసియా ప్రాంతంతోపాటు హవాయి దీవుల్లో బ్లూ జావా అరటి పండ్లను బాగా పండిస్తారు. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలోనూ ఈ అరటి పండ్లను ఎక్కువగా సాగు చేస్తారు. వీటి ధర చాలా ఎక్కువగా ఉంటుంది. వీటి ఐస్ క్రీమ్ ఫ్లేవర్ కారణంగా చాలా మంది ఈ పండ్లను ఇష్టంగా తింటారు. ఈ పండ్లు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. బ్లూ జావా అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

### అనేక ప్రయోజనాలు..

ఈ అరటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా కూడా ఉంటుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మూడ్‌ను మారుస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతత లభించేలా చేస్తుంది. విటమిన్ బి6 వల్ల మెదడు యాక్టివ్‌గా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గర్భిణీలు ఈ పండ్లను తింటే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బ్లూ జావా అరటి పండ్లను తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కానీ సామాజిక మాధ్యమాల్లో షేర్ అవుతున్న ఫొటోల మాదిరిగా ఇవి అచ్చం నీలి రంగులో ఉంటాయని భ్రమ పడకండి.

## తలనొప్పి తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌తో పనిలేదు..ఈ ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు..



ప్రస్తుతం చాలా మంది నిత్యం తలనొప్పి సమస్యతో బాధపడుతున్నారు. దీన్ని పట్టించుకోకుండా అలాగే నిర్లక్ష్యం చేస్తే అది మైగ్రేన్‌గా కూడా మారుతోంది. తలనొప్పి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు వంటి కారణాల వల్ల చాలా మంది తలనొప్పి బారిన పడుతుంటారు. ఇక ఎండకాలం శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది. దీంతో తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడితే తలనొప్పి వస్తుంది. అయితే తలనొప్పి వస్తే అందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### అల్లం టీ..

ఎండాకాలంలో శరీరంలోని నీరు త్వరగా బయటకు పోతుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. ఇది తలనొప్పిని కలగజేస్తుంది. ఒక వేళ మీకు వచ్చిన తలనొప్పి ఇలాంటిదే అయితే నీళ్లను బాగా తాగాలి. నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయలు, తర్బూజా వంటి పండ్లతోపాటు కీరదోసను తినాలి. దీంతో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. అలాగే శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీంతో తలకు రక్త ప్రసరణ మెరుగు పడి తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్లం టీని సేవిస్తున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి తలనొప్పిని తగ్గిస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఒక కప్పు మోతాదులో అల్లం టీని సేవించాలి. దీంతో కూడా తలనొప్పి తగ్గిపోతుంది.

### పెప్పర్‌మింట్ ఆయిల్..

పెప్పర్‌మింట్ ఆయిల్ మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీని ఎసెన్షియల్ ను తెచ్చి అందులో కాస్త ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరినూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని నుదుటిపై రాయాలి. రోజుకు ఇలా 2 సార్లు చేస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. బాగా కాంతి ఎక్కువగా ఉండే వస్తువులను తదేకంగా చూసినా కొందరికి తలనొప్పి వస్తుంది. అంటే ఉదాహరణకు టీవీలు లేదా కంప్యూటర్లు, ఫోన్లకు బ్రైట్‌నెస్‌ను అధికంగా పెట్టి కొందరు చూస్తారు. ఇది అసలు మంచిది కాదు. కళ్లపై తీవ్రమైన ఒత్తిడి పడేలా చేస్తుంది. దీంతో తలనొప్పి వస్తుంది. కనుక డిజిటల్ తెరలను ఎల్లప్పుడూ చాలా తక్కువ బ్రైట్ నెస్‌లోనే వీక్షించాలి. అలాగే తలనొప్పి అధికంగా ఉన్నవారు అరటి పండ్లను తింటే మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఉండే మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు తలనొప్పిని తగ్గిస్తాయి.

### పండ్లు, నట్స్..

రాస్ప బెర్రీలు, బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. యాప్రికాట్స్ లేదా అంజీర్ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అలాగే మెగ్నిషియం అధికంగా ఉండే బాదం పప్పు, జీడిపప్పు, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి కాయ విత్తనాలు, బ్రెజిల్ నట్స్ ను తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి వాపులను, నొప్పులను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. కనుక తలనొప్పి అధికంగా ఉన్నవారు మెడిసిన్లను వాడకుండా ఈ చిట్కాలను పాటిస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే ఏం చేసినా తలనొప్పి తగ్గడం లేదు అనుకునేవారు డాక్టర్‌ను కలిస్తేనే మంచిది.

# ఈ బంధం దృఢమైనది!‘



తెలంగాణ గవర్నర్ ఎవరు?’ అని ఓ జర్నలిస్ట్‌ను అడిగినా వెంటనే పేరు చెప్పడం కష్టం. ఈ వ్యాసం రాయడానికి ముందు నేను కూడా గవర్నర్ పేరు జిష్ణుదేవ్ వర్మ అని గూగుల్‌లో చూసి తెలుసుకున్నా. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికారపక్షం, ప్రతిపక్ష నాయకుల పేర్ల కన్నా గవర్నర్ తమిళిసై పేరు, ప్రతిపక్ష నాయకురాలిగా ఆమె ప్రభుత్వంపై చేసే విమర్శలకు మీడియాలో బాగా ప్రచారం లభించేది. ఐటీ ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చిన దాసోజు శ్రవణ్‌కుమార్ పేరును గవర్నర్ కోటా కింద బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేస్తే గవర్నర్ తమిళిసైకి శ్రవణ్‌లో రాజకీయ నాయకుడు కనిపించారు. సిఫారసును గవర్నర్ ఆమోదించలేదు. అదే ఖాళీలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారు. కోదండరాం ఒక రాజకీయ పార్టీ ఏర్పాటుచేసి దానికి అధ్యక్షుడిగా ఉన్నారు. కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు. అయినా కోదండరాంలో రాజకీయ నాయకుడు కనిపించలేదు. బీజేపీకి నచ్చిన పార్టీ అధికారంలో ఉంటే గవర్నర్‌ల వ్యవహారం ఒక రకంగా ఉంటుంది. నచ్చకపోతే ఇంకో రకంగా ఉంటుంది. అందుకు గవర్నర్‌గా తమిళిసై వ్యవహార శైలియే ప్రధాన కారణం. నిజానికి బీజేపీ రాజకీయాల ప్రకారం రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికన్నా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వాన్ని గవర్నర్ ఎక్కువ ఇబ్బంది పెడతారనుకుంటాం. కానీ, బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ నిర్ణయాలకు గవర్న ర్ అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ పేరు జర్నలిస్ట్‌లకు సైతం గుర్తులేనంత సాఫీగా సాగిపోతున్నది. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల అనుబంధానికి ఇదో ఉదాహరణ. రాజకీయపక్షాల మధ్య ఒప్పందాలు, స్నేహాలు లిఖిత పూర్వకంగా ఉండవు. తమ తమ పార్టీల ప్రయోజనాల మేరకు పార్టీల మధ్య ఇలా అనుబంధాలు పెనవేసుకుంటాయి. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలకు ఉమ్మడి శత్రువు బీఆర్ఎస్. దీనివల్ల అనివార్యంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య అనుబంధం ఏర్పడుతున్నది. ఒకవేళ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తాము ఉధృతంగా ఉద్యమించినా ఇప్పటికిప్పుడు మేం అధికారంలోకి రాం, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మా ఉద్యమం వల్ల బీఆర్ఎస్‌కే లాభమనే భావన బీజేపీలో ఉండటం సహజం. పైకి ప్రకటించకపోయినా బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండింటిలో ఒక పార్టీ కోరుకోమంటే కాంగ్రెస్ అధికారంలోకి రావడమే మేలని బీజేపీ కోరుకుంటుంది. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ బలహీనపడుతుంది, అప్పుడు ఆ స్థానాన్ని తాము తీసుకోవచ్చనే ఆలోచనలో బీజేపీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతుంది. అందుకే, రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలు ఎన్ని ఉన్నా బీజేపీ మాత్రం ఇంకా బీఆర్ఎస్‌నే విమర్శిస్తున్నది. ‘కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో అడవులను నాశనం చేస్తున్నది’ అని హెచ్‌సీయూ వ్యవహారంలో ప్రధాని విమర్శిస్తే తెలంగాణలో మాత్రం ఏ ఒక్క బీజేపీ నాయకుడు నోరు మెదపలేదు. అంటే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీ బద్ధ శత్రువులైనా ఈ రెండు పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఒకరి పట్ల ఒకరు సానుకూల ధోరణితో ఉన్నారనేది సుస్పష్టం. ‘కాంగ్రెస్ ముక్త్ భారత్’ నినాదం ఇచ్చిన పార్టీ బీజేపీ. దేశవ్యాప్తంగా ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నట్టు చెప్పుకుంటున్న పార్టీ కాంగ్రెస్. దేశవ్యాప్తంగా ఈ రెండు పార్టీలు పరస్పరం ఆగర్భ శత్రువుగా భావిస్తాయి. కానీ, తెలంగాణలో మాత్రం వీటికి విడదీయరాని అనుబంధం ఉన్నది. రాజకీయ పార్టీలు తమ ప్రయోజనం కోసమే పనిచేస్తాయి. ఏ రాజకీయ పార్టీ కూడా మరో పార్టీ ప్రయోజనం కోసం పనిచేయదు. బీజేపీ తమ రాజకీయ ప్రయోజనం కోసమే కాంగ్రెస్ పట్ల అనుకూల వైఖరితో ఉంటున్నది. అదేవిధంగా కాంగ్రెస్ సైతం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ పట్ల సానుకూల వైఖరితో ఉంటున్నది. ఈ రెండు జాతీయ పార్టీల ఉమ్మడి శత్రువు బీఆర్ఎస్. ఈ మధ్య కేంద్రమంత్రి బండి సంజయ్ ఓ సమావేశంలో మాట్లాడుతూ ‘కాంగ్రెస్‌కు క్యాడర్ ఎక్కడుంది? బీఆర్ఎస్‌పై మనం పోరాడితే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాడు’ అని ప్రకటించారు. ఇందులో కొంత నిజం ఉన్నది. చివరికి బండి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదవ తరగతి ప్రశ్న పత్రాన్ని లీక్ చేయించి ఉద్యమించారు. విచారణలో బండి సంజయ్ సెల్‌ఫోన్‌ను పోలీసులు అడిగితే పోయిందని చెప్పారు. ప్రభుత్వంపై పోరాడేందుకు విద్యార్థుల భవిష్యత్తును సైతం నాశనం చేసేందుకు పేపర్ లీక్ చేయించిన బండి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయినా మౌనంగా ఉన్నారంటే బీజేపీ, కాంగ్రెస్ మైత్రిని అర్థం చేసుకోవచ్చు. హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టి, రాత్రికి రాత్రి వంద ఎకరాల్లో చెట్లను నరికితే వన్యప్రాణులు మరణించడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయిం ది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జైలుకు పంపుతామని హెచ్చరించింది. ఇది మాట వరుసకు హెచ్చరిక కాదు, చెట్లు కూల్చిన వంద ఎకరాల్లో తిరిగి మొక్కలు నాటడం గురించి ప్రశ్నించి, లేకపోతే అక్కడే జైలు నిర్మించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జైలుకు పంపుతామని తాజాగా బుధవా రం సుప్రీం కోర్టు హెచ్చరించింది. సుప్రీం కోర్టు సైతం సీరియస్‌గా తీసుకున్న ఈ అంశాన్ని బీజేపీ మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా బీజేపీ నాయకులు ఇంకా బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలో ఉం దని భావిస్తూ%ౌ% హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో సైతం బీఆర్ఎస్‌నే విమర్శిస్తున్నారు. ఈ భూముల వ్యవహారంలో బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా, ప్రభుత్వానికి అనుకూలంగా వాదిస్తున్నారు. తమిళనాడులో బిల్లులు ఆమోదించకుండా ప్రభుత్వాన్ని గవర్నర్ ముప్పు తిప్పలు పెడితే చివరికి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఒక్క తమిళనాడులోనే కాదు, కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఢిల్లీలో సైతం ఇదే పరిస్థితి. బీజేపీ, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌లతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సమస్యనే ఎదుర్కొంటున్నాయి. కానీ, తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్న పరిస్థితులున్నాయి. అంటే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల బంధం ఎంత దృఢంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

# వారిలో.. షో-ఆఫ్ సిండ్రోమ్



సోషల్ మీడియా ఇప్పుడు జీవితంలో భాగమైంది. ఉదయం కాఫీతో సెల్ఫీ నుంచి రాత్రి గుడ్‌నైట్ ఎమోజీ వరకు అన్నీ ఇక్కడే కనిపిస్తాయి. సామాన్యుల నుంచి రాజకీయ నాయకులు, అధికారుల వరకు అందరూ దీన్ని వాడుతున్నారు. ఒకప్పుడు సమాచార షేరింగ్ కోసం వచ్చిన ఈ వేదిక ఇప్పుడు షో-ఆఫ్ సిండ్రోమ్‌గా మారింది. ఎందుకిలా? దీని ప్రభావం ఏంటి? %సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు. సోషల్ మీడియా ఒకప్పుడు స్నేహితులతో మాట్లాడే సాధనంగా ఉండేది. ఇప్పుడు ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఇలా సామాజిక మాధ్యమాల విప్లవం విస్తరించింది. వాట్సాప్‌లో స్టేటస్‌లు, టెలిగ్రామ్ గ్రూప్‌లు కూడా జోడయ్యాయి. రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారం కోసం వీటిని వాడుతున్నారు. అధికారులు తమ పనులను ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యులు సెల్ఫీలు, రీల్స్‌తో బిజీగా గడిపేస్తున్నారు. ఈ వేదిక ఇప్పుడు లైక్‌లు, షేర్ల కోసం పోటీపడే రణరంగంగా మారిపోయింది. దీంతో ఇంప్రెషన్ మేనేజ్‌మెంట్ పుట్టుకొచ్చింది. ఇది ఇతరుల మనస్తత్వాన్ని ప్రభావితం చేసేందుకు వేసే ఎత్తుగడ. ఎవరి ప్రభావం ఎక్కువగా ఉంటుందో, ఎవరు ఎక్కువ లైకులు, షేర్స్, కామెంట్లు సాధిస్తారో అనేది లక్ష్యంగా మారిపోయింది. అధికారులు, రాజకీయ నాయకులు తమ పనులను గొప్పగా చూపించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రతిరోజూ చేసే సాధారణ కార్యక్రమాలను కూడా అసాధారణ ఘట్టాలుగా ప్రొజెక్ట్ చేస్తున్నారు. ఒక సమావేశానికి హాజరైనా, షేక్ హ్యాండ్ ఇచ్చినా.. దాన్నో చారిత్రక క్షణంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కన్నా, సెల్ఫ్-ప్రామోషన్ మిన్నఅన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

### రోజువారీ ఉదాహరణలు

సామాన్యంగా వ్యక్తులు తమకు అనుకూలమైన అభిప్రాయాన్ని ప్రజల్లో జొప్పించేందుకు ఈ సోషల్ మీడియాను బలంగా ఉపయోగిస్తారు. పత్రికలు, టీవీ లాంటి సంప్రదాయ మీడియా వేదికల్లో పబ్లిష్ అయ్యేవి, ప్రసారం అయ్యే వాటికి కొంత ప్రామాణికత ఉంటుంది. కానీ, సోషల్ మీడియా వేదికలపై ఎలాంటి నియంత్రణ కనిపించదు. వాస్తవికత పక్కన పెట్టేసి.. తమ గురించి, తమ పనితీరు గురించి ఎవరు పడితే వారు, ఏవేవో కథనాలు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు సైతం ఈ ధోరణికి అలవాటుపడ్డారు. లైక్‌లు, కామెంట్లు, షేర్ల కోసం పిల్లల నుంచి పెద్దల వరకు కొందరు తక్కువ స్థాయి కంటెంట్ పోస్టు చేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే ఎవరైనా తాము చేసిన పనికన్నా.. ప్రచారానికే ఎక్కువగా ఆరాటపడుతున్నారు.

### సెల్ఫ్‌డబ్బా..

సోషల్ మీడియాలో మీ గురించి ఇతరులు ఏం ఆలోచిస్తారనేది ముఖ్యమైంది. ఒక నాయకుడు రోజూ పోస్టు పెడితే అతను చాలా చురుగ్గా ఉన్నట్టు కనిపిస్తుంది. నిజంగా గ్రౌండ్ లెవల్‌లో ఆ పని జరిగిందా అంటే అనుమానమే! ‘నేను ఇలా చేశాను’ అని చెప్పడం రివాజుగా మారింది. నిపుణులు దీన్ని ‘నార్సిసిజం ఎపిడెమిక్’గా అభివర్ణిస్తున్నారు. ప్రభావం చూపే వ్యక్తిగా నిలవాలనే తపన, విజయవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందాలనే కోరికతో వర్చువల్ స్ట్రాటజీని అమలు చేస్తున్నారు. సోషల్ మీడియాను సెల్ఫ్‌డబ్బా కొట్టుకోవడానికి వేదికగా మార్చేశారు.

### లైక్‌లతో ఆనందం

సోషల్ మీడియాలో లైక్స్, షేర్స్, కామెంట్లు పొందడమే ప్రధాన లక్ష్యంగా మారుతున్నది. పోస్టు చేసిన ప్రతిసారీ మరింత స్పందన రావాలని చూసే ఈ సైకిల్‌ను ‘డోపమైన్ రష్’ అని పేర్కొంటున్నారు నిపుణులు. వాస్తవ పాలన కన్నా, సోషల్ మీడియా ట్రెండ్స్‌లో కనిపించడమే వీళ్లకు ముఖ్యం అన్నమాట. ప్రజల్లో తమ ‘డిజిటల్ ఇమేజ్’ మెరుగుపడితే, నిజమైన పనితీరు ఎలా ఉన్నా ఫలితాలు సాధించొచ్చనే భావన పెరగడమే ఇందుకు కారణం. సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు. ఇవి చూడటానికి బాగుంటాయి. కానీ, వీటిలోని నిజాయతీ మాత్రం శంకించాల్సిందే! ‘సోషల్ మీడియా ఒక సాధనంగా ఉండాలి. అది ప్రజా సేవను మరిచేలా మారకూడదు’ అనేది నిపుణుల మాట. విజయాలను పంచుకోవడం మంచిదే. కానీ, డిజిటల్ ప్రచారం నిజమైన పాలనను దాటిపోకూడదు.

## రాష్ట్రపతికి ఎలా ఆదేశాలిస్తారు? సుప్రీంకోర్టు వ్యాఖ్యలను తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు. ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నతమైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్రపతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాదన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకోలేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహారాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉందన్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తున్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తించదు అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిందన్నారు.